# పెద్దికి బ్రహ్మారథం

- అడుగడుగునా నీరాజనాలు
- బతుకమ్మలతో మహిళల ఘన స్వాగతం
- నర్సంపేట నియోజకవర్గంలో హోరెత్తిన ప్రచారం
- గెలుపు ఖాయం.. మెజార్టీయే లక్ష్యం
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


బతుకమ్మలతో ర్యాలీగా తరలివస్తున్న గిరిజన మహిళలు

నల్లబెల్లి, నవంబర్ 11: నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. మహిళలు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వీరతిలకం దిద్ది ఆశీర్వదిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పెద్ది నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లె, అర్శనపెల్లి, రాయతీర్థం, పద్మాపురం, బుచ్చిరెడ్డిపల్లె, కన్నారావుపేట, శనిగరం, రుద్రగూడెం, బజ్జుతండా, గుండ్లపహాడ్, నారక్కపేట, బిల్యానాయక్‌తండా, అర్వయ్యపల్లెలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని రైతుల అభివృద్ధి కోసం మండలానికి హార్టికల్చర్ రిసోర్స్ సెంటర్‌ను మంజూరు చేయించానని, తనను ఆదరించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ నాయకుడు ఏడు గ్రామాలను ముంపునకు గురిచేసి రంగాయచెరువు ప్రాజెక్టు నిర్మించేందుకు కుట్ర చేస్తే ఈ ప్రాంత ప్రజలు తరిమి కొట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆశీర్వాదంతో ఈ ప్రాంత సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఇంజినీరింగ్ అధికారులతో రీ సర్వే చేయించి ముంపును నివారించి రబ్బరింగ్ సిస్టమ్ ద్వారా రంగాయచెరువు ప్రాజెక్టు నిర్మించామన్నారు. గోదావరి జలాలను తీసుకురావడంతో రంగాయచెరువు, పాకాల, మాదన్నపేట జలాశయాలకు జలకళ సంతరించుకొని రైతులు రెండు పంటలు పండిస్తున్నారని వివరించారు. అలాగే, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం ఇప్పించినట్లు గుర్తుచేశారు. తన గెలుపు ఖాయమైందని, అధిక మెజార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ప్రచారంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల ఎన్నికల ఇన్‌చార్జి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ అభివృద్ధి

నర్సంపేట/నర్సంపేటరూరల్/ఖానాపురం: తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట 13వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధికారంలోకి రానుందని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని పెద్ది అన్నారు. వేలాది కోట్ల రూపాయలతో నర్సంపేట డివిజన్‌ను అభివృద్ధి చేశానని, కొన్ని ఇప్పటికే పూర్తయ్యాయని, కొన్ని పనులు కొనసాగుతున్నాయని, మరికొన్ని టెండర్ దశలో ఉన్నట్లు వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మండల వినోద, బూస రాజ్‌కుమార్, దండు క్రాంతి, మంద మధు, కందంతల రవితేజ, అభిలాష్, వంశీ, రాజేశ్, లక్ష్మణ్, క్రాంతి, రవితేజ, రాజ్‌కుమార్, వంశీ, సురేశ్, నాగరాజు, శివాజీ, రాజు, హరీశ్, కనుకమల్లి, శివగణేశ్, రాజేశ్, శివ, శరత్, కమల్, రోహిత్, అవినాష్, రాకేశ్, వినయ్, రాజు, రాజశేఖర్, ఆకాశ్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ బాధ్యులు నల్లా మనోహర్‌రెడ్డి, బండి ప్రవీణ్, రాణాప్రతాప్‌రెడ్డి, బోళ్ల స్వామి, పుల్లూరి స్వామి, మేడిద శ్రీను పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలం మాదన్నపేటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. గ్రామానికి చెందిన డాక్టర్ పుట్ట రాజశేఖర్, మారపాక రమేశ్, బైరబోయిన నరేశ్, గొర్రె అజయ్, మారపాక తరుణ్, పుట్ట రోహిత్, గారబోయిన వంశీ, గంగరబోయిన తరుణ్, నిమ్మల రాకేశ్, పిట్టల శేషు, బరుపట్ల రాఘవేంద్ర, మారపాక రమేశ్, కల్వచర్ల రాజు, పెండ్యాల రమేశ్‌తోపాటు మరికొంత మంది పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామాల సత్యనారాయణ, ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కడారి కుమారస్వామి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, గంగాడి తిరుపతిరెడ్డి, కట్టస్వామి, నర్సయ్య పాల్గొన్నారు. అంతేకాకుండా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు చెందిన యువకులు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో దొంత జగన్, శంకర్‌తోపాటు మరికొంత మంది ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ముచ్చా యాదగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, వార్డు సభ్యుడు ముద్దంగుల సంపత్, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రవి పాల్గొన్నారు.


బుచ్చిరెడ్డిపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది


ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న 13వ వార్డు శ్రేణులు

# ఈవీఎం, వీవీ ప్యాట్స్‌పై అవగాహన తప్పనిసరి

- వాటి పనితీరును ముందస్తుగా చెక్ చేసుకోవాలి
- పోలింగ్ రోజు పీవోలు, ఏపీవోలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాక్

హనుమకొండ, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎంలు), వీవీ ప్యాట్స్‌పై పోలింగ్ అధికారులు(పీవోలు), అదనపు పోలింగ్ అధికారులు(ఏపీవో) తప్పనిసరిగా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో శనివారం ఈవీఎంలు, వీవీప్యాట్స్ పనితీరుపై పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటి పనితీరుపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్ సరిగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని ముందస్తుగా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ చేపట్టే ముందు, ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను పీవోలు, ఏపీవోలకు ఈ సందర్భంగా వివరించారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, డీఈవో అబ్దుల్ హై పాల్గొన్నారు.

### మీడియా సెంటర్ సందర్శన

హనుమకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను కలెక్టర్ సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ చానెళ్లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, ఎస్ఎంఎస్‌లు, ఇతర ఆడియో, వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. పత్రికలు, న్యూస్ చానళ్లలో వచ్చే పెయిడ్ న్యూస్‌ను ఎంసీఎంసీ కమిటీ గుర్తించాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టయ్యే వార్తలు, వీడియోలను గమనించాలన్నారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి సీ విజిల్ యాప్ ద్వారా పౌరులు ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్‌కుమార్, ఎం.సి.ఎం.సి. సభ్యులు భూపాల్, దాసరి కృష్ణారెడ్డి, అరుణ ఉన్నారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లాకు కేటాయించిన జనరల్ అబ్జర్వర్ హెచ్ఎన్ గోపాలకృష్ణ జిల్లాకు చేరుకోగా కలెక్టర్ సిక్తా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అంతేకాకుండా ఓటింగ్ శాతం పెంచేందుకు రాష్ట్ర, జిల్లా కన్స్యూమర్ అసోసియేషన్, తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిశారు. ఓటింగ్ శాతం పెంచేందుకు రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్స్యూమర్ ఫోరం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఠాకూర్ రతన్‌సింగ్, కార్యదర్శి సుదర్శన్ గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలు వసంత, శ్రీనివాసరావు, విజయరామారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాక్

# హనుమకొండ జిల్లా ఓటర్లు 5,08,124 మంది

హనుమకొండ, నవంబర్ 11: హనుమకొండ జిల్లా ఓటర్ల లెక్క తేలింది. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 5,08,124 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. వీరిలో పురుషులు 2,49,946 మంది, మహిళలు 2,58,163 మంది ఉన్నారు. అయితే, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 31వ తేదీ వరకు ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించిన జిల్లా యంత్రాంగం ఈ నెల 10 వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసింది. శనివారం తుది ఓటర్ల లెక్క తేల్చారు. 104-పరకాల నియోజకవర్గం పరిధిలో మొత్తం 2,21,436 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,08,280 మంది పురుషులు, 1,13,154 మంది మహిళలు, ఇద్దరు థర్డ్ జెండర్స్ ఉన్నారు. అలాగే, 105-వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,86,688 మంది ఉండగా, వీరిలో 1,41,666 మంది పురుషులు, 1,45,009 మంది మహిళలు, 13 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. వీరందరూ ఈ నెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# బీజేపీ అభ్యర్థి ప్రదీప్‌రావుపై కేసు నమోదు

వరంగల్, నవంబర్ 11: తూర్పు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుపై ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ప్రవీణ్‌చంద్ర ఫిర్యాదు మేరకు ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. శుక్రవారం నామినేషన్ వేసేందుకు 150 మందితో ర్యాలీ తీస్తానని అనుమతి తీసుకొని సుమారు మూడు వేల మందితో ర్యాలీ నిర్వహించారు. సువిధ ద్వారా తీసుకున్న ర్యాలీ అనుమతి పత్రాలు, ర్యాలీ వీడియోలను ఫిర్యాదుతోపాటు పోలీసులకు అందజేశారు.

# సిబ్బంది ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి : సీపీ

సుబేదారి, నవంబర్ 11: విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించి మాట్లాడారు. పోలీసు సిబ్బంది విధినిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లకు గురై అనారోగ్యంతో బాధపడుతుంటారన్నారు. ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య శిబిరాలను సిబ్బంది వినియోగించుకోవాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి సిబ్బంది శారీరక వ్యాయమం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు అబ్దుల్ బారి, అదనపు డీసీపీ సంజీవ, ఏసీపీలు నాగయ్య, జితేందర్, అనంతయ్య, డేవిడ్‌రాజ్, మల్లయ్య, కిరణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


సీపీకి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

Softpath System, LLC and Exceed Management Pvt. Ltd.,
WALK-IN-INTERVIEWS
Every Monday to Friday
(5 PM - 8 PM IST)
WE ARE Hiring!
100 Openings
Join Our Team
QUALIFICATIONS:
- Post Graduates / Graduates
- Minimum 3 Years of Experience in any field
- Excellent communication skills
PERKS/BENEFITS:
- Salary - Best in the Industry
- Health Benefits
- Incentives
If interested, send your resume to warangal@softpath.net
Contact: +91 93469 89743
SOFTPATHSYSTEM ACCELERATING GROWTH
OPTEVUS | WYDOR
Exceed Management Pvt Ltd
(Subsidiary of Softpath System LLC)
The IT and Management People
Walk-in @ 1st Floor, Chaitanya (Deemed to be University), Jagruthi Colony, Kishanpura, Hanumakonda - 506001, Telangana.